***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 28 డిసెంబరు, 2018.**

**కరువు బంద్ సందర్భంగా జరిగిన అరెస్టులకు ఖండన**

రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బంద్ నిర్వహిస్తున్న సిపిఐ(యం), సిపిఐ నాయకులను, రైతు, ప్రజాసంఘాల నాయకులను అరెస్టులు చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

వరుస కరువులతో రైతులు పంటలు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. భూములను అమ్ముకుని వలసలు పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుందే తప్ప ఎటువంటి సహాయక చర్యలు చేపట్టలేదు. రైతుల పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ రోజు బంద్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాల్సింది పోయి వరుణుడి మీద నెపం మోపి తన బాధ్యతను విస్మరిస్తోంది. ఈ సందర్భంగా ఒంగోలులో సిపిఐ(యం), సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, కె.రామకృష్ణలతోపాటు వివిధ ప్రాంతాలలో వందలాది కార్యకర్తలను అరెస్టులు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధం ప్రయోగించడం దుర్మార్గం. ప్రభుత్వం ఇకనైనా ఉద్యమాలను అణచివేయడం మాని రైతులకు ఆదుకోవాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఈ అరెస్టులను ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

| | | |
|---|---|---|
| **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ (యం) | **(జల్లి విల్సన్)**<br>సిపిఐ | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |